




RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY
సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ శనివారం 20-07-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 189 పేజీలు : 4 వెల : రూ 2-00


## సీఎం రేవంత్ రెడ్డి అమెరికా టూర్ ఖరారు

హైదరాబాద్,జూలై19: సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ఖరారైంది. ఆగస్టు 3న రాత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా బయల్దేరనుంది. ఈ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలను సీఎం కలవనున్నారు. వారితో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురానున్నారు. డల్లాస్ తదితర రాష్ట్రాల్లో ఈ పర్యటన సాగనుంది. ఆగస్టు 11న రేవంత్‌రెడ్డి అమెరికా నుంచి తిరిగి రానున్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్‌తో సమాంతరంగా సెమీ రెసిడెన్షియల్స్ : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పటిష్టతకు సరికొత్త విధానంతో ముందుకెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ కారదర్శి బుర్రా వెంకటేశంకు ముఖ్యమంత్రి సూచించారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్‌తో సమాంతరంగా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్‌వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు సీఎం. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని సూచించారు.అంగన్‌వాడీలలో విద్యాబోధనకు అదనంగా ఒక టీచర్‌ను నియమించేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. 4వ తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు వెళ్లేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని ఆదేశించారు.విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రభుత్వ నిధులతోపాటు సీఎస్ఆర్ ఫండ్స్‌తో విద్యార్థులకు అన్ని వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## గ్రూప్-2 అభ్యర్థులకు అలర్ట్.. పరీక్ష వాయిదా..

### మళ్లీ ఎప్పుడంటే..




హైదరాబాద్ : తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.. ఆగస్టు 7, 8న జరగాల్సిన గ్రూప్-2 పరీక్షపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది.. గ్రూప్-2 పరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేసింది..డీఎస్సీ పరీక్షల కారణంగా వాయిదా వేయాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేయడంతో గ్రూప్-2 ను తెలంగాణ ప్రభుత్వం వాయిదా వేసింది. డీఎస్సీ పరీక్షలు ఉన్న నేపథ్యంలో గ్రూప్ 2 పరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేసిన ప్రభుత్వం.. కొత్త తేదీలని త్వరలోనే ప్రకటించనుంది. గ్రూప్ ? 2లో 783 పోస్టులు ఉండగా.. 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. డీఎస్సీ, గ్రూప్-2 వెంటవెంటనే ఉండటంతో వాయిదా వేయాలని అభ్యర్థులు గత కొంత కాలం నుంచి డిమాండ్ చేస్తున్నారు. దీంతో రేవంత్ సర్కార్ అభ్యర్థుల వినతులకు అనుగుణంగా డిసెంబర్ నెలకు వాయిదా వేయాలని నిర్ణయం తీసుకుంది..వాస్తవానికి గత కొంతకాలం నుంచి డీఎస్సీ, గ్రూప్ 2 ఎగ్జామ్స్ వాయిదా వేయాలని డిమాండ్ చేస్తుండగా.. ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయడానికి నిరాకరించింది.. ఈ క్రమంలో ప్రభుత్వం నిన్న అభ్యర్థులతో చర్చలు జరిపింది.. పోస్టులు పెంచి ఎగ్జామ్ వాయిదా వేయాలని అభ్యర్థులు డిమాండ్ చేయడంతో సానుకూలంగా స్పందించింది.మొత్తం 18 విభాగాల్లో 783 పోస్టులతో టీజీపీఎస్సీ గత ఏడాది గ్రూప్ 2 ఉద్యోగ ప్రకటన జారీచేసిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు దరఖాస్తులు స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,51,943 మంది అభ్యర్థులు

## వాయుగుండంగా మారిన అల్పపీడనం..

### ఐదుజిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!



హైదరాబాద్ : ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాన్ని ఆనుకొని వాయువ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శుక్రవారం వాయుగుండంగా మారిందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పూరీకి ఆగ్నేయంగా 70 కిలోమీటర్ల, ఏపీలోని కళింగపట్నం తూర్పు-ఈశాన్యంగా 240 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. శనివారం తెల్లవారు జామున వాయువ్యదిశగా పయణించి.. పూరీ సమయంలో ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి 24గంటల్లో క్రమంగా బలహీనపడుతుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల రెండురోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది.ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, నిజామాబాద్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్? ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## 'ఎలక్టోరల్ బాండ్ స్కామ్' పై దాఖలైన పిటిషన్‌పై జులై 22న విచారణ

న్యూఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్లను (ఇబి) ఉపయోగించి ఎలక్టోరల్ ఫైనాన్సింగ్‌లో జరిగిన కుంభకోణంపై న్యాయ పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ దాఖలైన పిటిషన్ల క్లచ్‌ను సుప్రీంకోర్టు జూలై 22న విచారించనుంది.పిటిషనర్ లాభాపేక్షలేని సంస్థ, 'కామన్ కాజ్ అండ్ సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్' (సిపిఐఎల్) తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఈ అంశాన్ని ప్రస్తావించిన తర్వాత, ఈ విషయాలు వచ్చే వారం సోమవారంనాడు తేలుస్తామని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) ధనంజయ వై. చంద్రచూడ్ తెలిపారు.



## రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి : సీఎస్ ఆదేశం

హైదరాబాద్,జూలై19 : రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉ



న్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన పది పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా వ్యవహరించాలి.

### వన మహోత్సవంలో పండ్ల మొక్కలకు ప్రాధాన్యత
### ప్రతి ఇంటికి పండ్ల మొక్కల పంపిణీడిఆర్డిఓ, డిపిఓ ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సీతక్క

హైదరాబాద్ జూలై 19:స్థానిక ప్రజా ప్రతినిధుల పదవి కాలం ముగిసినందున పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు మరింత శ్రద్ధతో, బాధ్యతతో పని చేయాలని పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేసారు. వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి క్షేత్ర స్థాయి సిబ్బందికి సలహాలు, సూచనలివ్వాలని తెలిపారు. సరిగా విధులు నిర్వర్తించని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ తో కలిసి మంత్రి సీతక్క డీఆర్డీఓ, డీపీఓ లతో శుక్రవారం నాడు సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాకాలంలో చేపట్టాల్సిన చర్యలు, గ్రామీణ ఉపాధి హామీ పనులు, వన మహోత్సవం అమలుపై మార్గనిర్దేశం చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతు..వర్షాకాలంలో అధికార యంత్రంగమంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి రోగాలకు కారణమయ్యే దోమల నివారణకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామాల్లో జ్వరాలు వెలుగు చూసిన ...వెంటనే ఇంటింటి ఫివర్ సర్వేలు చేపట్టాలన్నారు.


## వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం



పెద్దపల్లి,జూలై19: గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారి

### గిట్టుబాటు ధరలు కూడా కల్పించని కెసిఆర్
### రైతులకు రుణామఫీ ఏకకాలంలో చేసిన ఘనత మాదే
### రాష్ట్రంలో ఆయిల్ పామ్‌కు మంచి అవకాశాలు
### జిల్లా పర్యటనలో మంత్రులు తుమమల, పొన్నం, శ్రీధర్ బాబు

రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. రైతు రుణమాఫీ చేయడానికి నాయకత్వం వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022 లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో అనంతరం రెడ్డి పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రైతుల సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ ఒకసారి తరువాత లక్ష 50 వేలు, తరువాత 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ కు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్న అన్ని ఖర్చులూ పొగ లక్షల్లో ఆదాయం వస్తుందని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. 2 లక్షల 103 మెట్రిక్ టన్నుల ఆయిల్ మార్కెట్ జరుగుతుంటే బయటి దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల పైన ఆయిల్ ఫాం పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పెద్దపల్లి జిల్లాలో 45 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం పెట్టడానికి ఇక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరినీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్త బస్సులకు పెద్ద ఎత్తున డిమాండ్స్ వస్తున్నాయని, చాలా చోట్ల కొత్త బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోమూడు వేలకు పైగా నియామకాలకు ఆదేశాలు జారీ చేశామని, ఇప్పటికే వెయ్యికి పైగా బస్సులు కొనుగోలు చేశామని, మరో 1500 బస్సులు కొనుగోలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్థిక పరిపుష్టి శక్తి రైతన్న దగ్గరే ఉందని, రైతన్నలకు ఆర్థిక శక్తిగా ఎదగాలని, డిసెంబర్ 3 న గెలిచామని, 7 న మంత్రిగా ప్రమాణం చేశానని, 9న ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు అందించామని మంత్రి పొన్నం వివరించారు. ఇప్పటి వరకు 62 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారని, 2100 కోట్లకు పైగా ఆర్టిసికి ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకంతో ఆర్టిసి నష్టాలు లేకుండా నడుస్తుందని, పెద్దపల్లిలో ఆర్టిసి బస్సు డిపో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోదావరి ఖని బస్సు స్టాండ్ రూపురేఖలు మారుస్తామని, ఆర్టిసి ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చామని, 2013 నాటి పెండింగ్ బాండ్లు చెల్లించామన్నారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.



# సంపాదకీయం

శనివారం 20-07-2024

## పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావంతో ఈసీకి సవాలే

భారతదేశ ప్రజాస్వామ్య ప్రక్రియకు మూలస్తంభమైన లోక్‌సభ ఎన్నికలు, కఠినమైన రాజకీయ ప్రచారానికి, శక్తివంతమైన ఎన్నికల డైనమిక్స్‌కు దృశ్యకావ్యం. రాజకీయ ప్రచారంలో నైతికతను, ఖచ్చితత్వాన్ని నిర్ధారించడం, భారత ఎన్నికల కమిషన్ ఎదుర్కుంటున్న అతి పెద్ద సవాళ్లు. డిజిటల్ ప్రభావం పెరిగేకొద్దీ, ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడుకోవడంలో, రాజకీయ ప్రయోజనాల కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల దుర్వినియోగాన్ని అరికట్టడంలో ఎన్నికల సంఘం పాత్ర కీలకం. ప్రకటనల ఖర్చును పర్యవేక్షించడం, కంటెంట్‌ను ధృవీకరించడం, న్యాయమైన పారదర్శక ఎన్నికల వాతావరణాన్ని పెంపొందించడానికి రూపొందించిన మార్గదర్శకాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండేలా చూసుకోవడం కూడా ఇందులో భాగమే. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం దేశం సిద్ధమవుతున్న సమయంలో, సాంప్రదాయక ఆన్-ది-గ్రౌండ్ ప్రచారాలు ఇంకా డిజిటల్ వ్యూహాల ప్రభావం కొత్త ఎత్తులకు చేరుకుంది. పొలిటికల్ అడ్వర్టైజింగ్ అనేది అభ్యర్థులు ప్రజలకు చేరువ అవ్వాలని చేసే ప్రయత్నం. ముఖ్యంగా ఏమి చేయబోతున్నాం, ఎలా చేయబోతున్నాం అనే విషయాలు ప్రజలకు తెలియజేయడం ఇందులో భాగమే!! ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేయడానికి సాధారణంగా ప్రకటనలను ఉపయోగిస్తారు. ముఖ్యంగా తమకే ఓటు వేయమని ఓటర్లను కోరుతూ ఉంటారు. తమకు అనుకూలమైన అంశాలను మాత్రమే కాకుండా.. ప్రత్యర్థి చేసే పనులపై వ్యతిరేకత తీసుకుని రావడానికి కూడా ప్రయత్నిస్తారు. గతంలో, రాజకీయ పార్టీ ప్రచార ప్రకటనలు న్యూస్ పేపర్ ప్రకటనలు, బిల్‌బోర్డ్‌లు, బ్రోచర్‌లు, రేడియో, టీవీ ప్రకటనలు, ఈ మెయిల్‌ల రూపంలో ఉండేవి. అయితే ఇటీవలి సంవత్సరాలలో సోషల్ మీడియాను రాజకీయ ప్రచారం కోసం ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ప్రచారాలను నిర్వహించేందుకు బలమైన సోషల్ మీడియా బృందాలను తయారు చేసుకున్నాయి. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ఇంటర్నెట్ వినియోగదారులలో ఒకటి. మిలియన్ల మంది ఓటర్లతో కనెక్ట్ కావడానికి రాజకీయ పార్టీలు, సోషల్ మీడియా, ఇంకా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఎక్కువగా ఉపయోగించుకున్నాయి. ఎన్నికల ప్రచార వ్యూహాలలో, రాజకీయ కథనాలను రూపొందించడంలో, వాటిని వ్యాప్తి చేయడంలో, ఇంకా ఈ డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, ఆలోచనల-ఆదర్శాల యుద్ధభూమిగా మారుతోంది. జనవరి నుంచి ఏప్రిల్ వరకు ఆంధ్రప్రదేశ్ ఇంకా తెలంగాణలో రాజకీయ ప్రకటనల డేటాను, మెటా యాడ్ లైబ్రరీ నుండి సేకరించాము. మా అధ్యయనం డేటాబేస్ జాబితాలోని మొదటి 10 పేజీలపై దృష్టి సారించి, ఃఏఖ, కాంగ్రెస్, వైసీపీ అనుకూలంగా ప్రకటనలను ప్రదర్శించే అనధికారిక పేజీలను ఫిల్టర్ చేసి, ఎంగేజ్‌మెంట్ ఆధారంగా ఈ పేజీల నుండి పోస్ట్‌లను వేరు చేసి, ఒక మిలియన్ కంటే ఎక్కువ ఇంటరాక్షన్‌లు ఉన్నవాటిని శాంపిల్ చేసాము. మెటా యాడ్ లైబ్రరీ అనేది యాడ్ పారదర్శకత కోసం సమగ్రమైన, శోధించదగిన డేటాబేస్. ఖర్చుపై, రీచ్ పై ఇంకా ఫండింగ్ ఎంటిటీలతో సహా మెటా టెక్నాలజీలలో వారు చూసే ప్రకటనల గురించి వివరణాత్మక సమాచారాన్ని వినియోగదారులకు ఇది అందిస్తుంది. సామాజిక సమస్యలు, ఎన్నికలు లేదా రాజకీయాలకు సంబంధించిన ప్రకటనల అదనపు సమాచారాన్ని కూడా అందిస్తుంది, ఈ ప్రకటనలు యాక్టివ్‌గా ఉన్నా లేదా నిష్క్రియంగా ఉన్నా వాటిని ఏడేళ్ల పాటు యాడ్ లైబ్రరీలో నిల్వ చేస్తుంది. టాప్ 100 పేజీలలో ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలకు సంబంధించిన టాప్ ప్రాక్సీ పేజీల జాబితాను, వారు ఖర్చు చేసిన మొత్తం ఇంకా వాటి ర్యాంకింగ్‌లను చూడండి టాప్ ప్రాక్సీ పేజీలలో, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఇంకా భారతీయ జనతా పార్టీకి అనుబంధంగా పేజీలను మేము గమనించాము. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి అనుబంధం ఉన్న టాప్ 4 ప్రాక్సీ పేజీలను, అలాగే భారతీయ జనతా పార్టీతో అనుబంధం ఉన్న ఒక ప్రాక్సీ పేజీని, ప్రకటనలు ఫేస్‌బుక్ పేజీలలోని పోస్ట్‌ల ద్వారా షేర్ అయిన కంటెంట్‌ను మేము సమగ్రంగా విశ్లేషించాము. జూఖీఅఖని రెండవ సారి అధికారంలోకి తీసుకురావడానికి ఎ-ఖంఅ సీఎం జగన్‌తో చాలా సన్నిహితంగా పనిచేసింది. ఈ సమన్వయం అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో ప్రణాళికాబద్ధమైన కంటెంట్ ప్రకటన, పంపిణీపై నియంత్రణ, ఒకే రకమైన కంటెంట్ ను ప్రమోట్ చేస్తున్న తెలివైన ప్రచార వ్యూహాన్ని స్పష్టం చేస్తుంది. నాయుడుని విమర్శించడానికి, జగన్ ఎజెండాను ప్రచారం చేయడానికి ఈ ప్రకటన సృజనాత్మక అంశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుం 'ప్రశ్నిస్తున్న తెలంగాణ' అనేది ఫిబ్రవరి 12, 2024న క్రియేట్ చేసిన మరో పేజీ. ఈ పేజీలో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ వ్యతిరేక ప్రకటనలే ఉన్నాయి. నరేంద్ర మోదీ, బీజేపీ పార్టీలకు మద్దతు ఇస్తూ ప్రచారం చేసే ప్రకటనల కంటే ఎక్కువ. ఃఖీూ పార్టీకి వ్యతిరేకమైన కంటెంట్‌తో కొన్ని ప్రకటనలు కూడా ఉన్నాయి. ఈ పేజీ వెబ్‌సైట్‌కి లింక్ చేశారు. ఈ వెబ్‌సైట్ ఏకైక లక్ష్యం కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఉండడమే స్వతంత్ర సంస్థల నేతృత్వంలో, ఒక పారదర్శక భాగస్వామ్య ప్రక్రియ ద్వారా, ఆన్లైన్ ప్రకటనలకై నిర్దిష్ట నియామావళిని రూపొందించాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. మెటా ప్రతిస్పందన రాజకీయ పార్టీలు, వాటి ప్రాక్సీ పేజీలు మెటా యాడ్ సిస్టమ్‌ను ఎలా ఉపయోగించుకుంటాయో హైలైట్ చేస్తూ మేము మెటాని సంప్రదించాము, అలాగే ఈ సమస్యపై వారి స్పందనను కోరాము. మెటా ప్రతినిధి ఇమెయిల్ ద్వారా ఇలా ప్రత్యుత్తరం ఇచ్చారు, "మేము ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించబడిన ప్రకటనలపై చర్యలు తీసుకుంటాము.

# విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
మోర్తాడ్ సీ.హెచ్.సీ, గాండ్లపేట్ పాఠశాల తనిఖీ









నిజామాబాద్, జూలై 19(లోకంతీరు) : విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. శుక్రవారం ఆయన మోర్తాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, గాండ్లపేట్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డ్, ఆక్సిజన్ ప్లాంట్, లేబర్ రూమ్, మెటర్నిటీ వార్డు, రోగులు, వారి సహాయకులకు భోజనం తయారు చేస్తున్న కిచెన్ రూమ్, వ్యాక్సినేషన్ గది తదితర వాటిని పరిశీలించారు. 30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా? తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురైన వారికి స్థానికంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు. సీ.హెచ్.సీలోనే కాన్పులు జరుగుతున్నాయా అని ప్రశ్నించగా, సాధారణ కాన్పులను స్థానికంగా నిర్వహిస్తున్నామని, సిజీరియన్ చేయాల్సిన కేసులను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని మెడికల్ ఆఫీసర్ సమాధానం ఇచ్చారు. పాముకాటుకు గురైన వారికి కూడా ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉందని, సరిపడా మందులను సిద్ధంగా ఉంచుకున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అవసరమైన మందులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని హితవు పలికారు. సీ.హెచ్.సీ పరిసరాల్లో పిచ్చిమొక్కలు పేరుకుపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వైద్యుల కొరత తీవ్రంగా ఉందని స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, నూతన భవనంలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నందున స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ఆసుపత్రికి మార్చురీ మంజూరైనందున వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కాగా, గాండ్లపేట్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు పూర్తయినందున తక్షణమే ఎం.బీ రికార్డు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని, తద్వారా వర్క్ ఏజెన్సీలకు బిల్లులు మంజూరు చేయవచ్చని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టర్ మోర్తాడ్ శివారులో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మోర్తాడ్ ఎంపిడిఓ ఆఫీసులో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించి, దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, మోర్తాడ్ మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ లకు సన్మానంకార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం ధైర్యంగా ఉండండి

-- బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి









భీంగల్ ప్రతినిధి(లోకంతీరు):రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ లుగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాయకులకు శుక్రవారం నాడు భీంగల్ పట్టణంలోని సహస్ర పంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మినరల్ డెవలప్మెంట్ ఛైర్మన్ గా నియమింపబడిన ఈరవత్రి అనిల్ కు,తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ గా నియమింపబడిన మానాల మోహన్ రెడ్డికి,వితనాభివృద్ధి ఛైర్మన్ అన్వేష్ రెడ్డికి,ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తహెర్ బిన్ హందాన్ కు సన్మాన కార్యక్రమంను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకే విద్య వైద్య వ్యవసాయ రంగాలను నిర్వీర్యం చేస్తూ కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడని,ప్రజలు సొంత భూమిపై లోన్ తీసుకోకుండా ధరణితో మోసం చేశారాణి, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు మేలు చేసే విధంగా రుణమాఫి చేస్తున్నారని, మాట ఇచ్చిన విధంగా ధరణి వాళ్ళ కాకుండా ప్రజల భూములు ప్రజలకు చెందాలని అధికారుల వద్ద సమస్యలు పరిష్కరించే విధంగా రేవంత్ రెడ్డి కార్యాచరణ సిద్ధం చేశారాణి ఆయన అన్నారు. కెసిఆర్ పది సాంవత్సరాలలో లక్షల రూపాయలు లోన్లు తీసుకువచ్చి అన్ని వ్యవస్థలను నాశనం చేసారని, రేవంత్ రెడ్డి ఇచ్చిభ మాట ప్రకారంగా జిల్లాలో 44,600 కుటుంవాలకు లక్ష లోపు రుణమాఫి చేశారాని, అదేవిధంగా ఆగష్టు 15 వరకు 2 లక్షల రుణమాఫి చేస్తామని తెలిపారు.రైతులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రైతులు ధైర్యంగా ఉండాలని,అదేవిదంగా విద్య రంగంలో ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విదగంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు.,పార్టీ కోసం పనిచేసిన వారికీ గుర్తింపు ఉంటుందని, వారికి పదవులు దక్కే విదంగా చూస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేసి దేశాన్ని అభివృద్ధి చేస్తే బీజేపీ దేశాన్ని అడుగునకు తొక్కేస్తునానరు. ప్రతి దానిపై ఊూ వేసి మనకు చేసిన అభివృద్ధి ఏమి లేదు. సోనియా గాంధీ కుటుంబం 20 సంవత్సరాలుగా ప్రధానిగా వుండి సొంత ఇల్లులేదని కానీ మోడీ పది సంవత్సరాలలో ఎంతో సంపాదించడాని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గానికి మూడు రాష్ట్ర పదవులు వచ్చినందుకు అన్ని స్థానిక సంస్థల్లో విజయం సాధించాలని, అందరు బాధ్యతతో కలిసి పని చేయాలనీ ఆయన అన్నారు.ఈ సందర్బంగా ఖనీజాభివృద్ధి ఛైర్మన్ ఈరావత్రి అనిల్ మాట్లాడుతూ ఈ పది సంవత్సరాలు అధికారంలో లేకున్నా కార్యకర్తలు పడ్డ కష్టాలను మేము చూశామని, పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి అందదండగ ఉండి,ఎన్నో అవకాశాలు వచ్చిన పార్టీ వదలని నేత సుదర్శన్ రెడ్డి అని,పది సంవత్సరాలుగా ఃఖీూ ఎన్ని కష్టాలు పెట్టిన భయపడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు నిలబడ్డారని అన్నారూ.ఎప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి పెట్టమని, కార్యకర్తల ఋణం తీర్చుకుంటానని అన్నారు.కానీ తెరాస నాయకులకు ఏవిధంగా ప్రజల డబ్బును దోచుకుందామనే ఆలోచన ఉంటే కాంగ్రెస్ నాయకులకు మాత్రం ప్రజలకు సేవ చేయాలనే ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫి చేసి రైతుల కళ్ళలో ఆనందం నింపారాని, ఈ రోజు మనం అందరం ప్రజల మధ్యలో తిరుగుతున్నాం అంటే అది రేవంత్ రెడ్డి వల్లనే అని ఆయన అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రజల కష్టాలు తెలిసిన సామాన్య వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నడని, కాంగ్రెస్ పార్టీలో వారసత్వ రాజకీయాలు ఉండవని చేసే కృషి వల్లనే గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. కార్యకర్తలకు ధైర్యం ఇవ్వడానికే ఈ కార్యక్రమం జరుగుతుందని, కాంగ్రెస్ జెండా మోసిన ప్రతి వ్యక్తికి న్యాయం జరుగుతుందని హమీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు ఎంతో అద్భుతమైన రోజు అని, ఈ రోజును ఎన్నటికీ మరువలేనిదని, సుదర్శన్ రెడ్డి వల్ల నా జీవితమే రాజకీయంగా మలుపు తిరిగిందని, నాకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నాకు అవకాశం ఇచ్చారని, నేను చేసిన ప్రతి పోరాటం లో అండదండగ వుండి సహకారం అందించారని అన్నారు.బాల్కొండ నియోజక వర్గ నాయకులు నాకు ఎంతో సంహరించారాని, నిజామాబాదు లో చేసిన ప్రతి పోరాటానికి బాల్కొండ నుండి అనేక మంది వచ్చి నా విజయంలో పలుపంచుకున్నారని,ప్రతి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏ పని చెప్పిన వంద శాతం పూర్తి చేసారని అన్నారు.గ్రామ గ్రామాన రైతు రుణమాఫి గురించి తెలపాలని మాణాల మోహన్ రెడ్డి అన్నారు.తహెర్ బిన్ హందన్ మాట్లాడుతూ ఈ రోజు చేస్తున్న సన్మానం ప్రతి కార్యకర్తకు చెందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట తప్పకుండ చెప్పిన విధంగా రైతు రుణమాఫి చేసారని, రాబోయే కాలంలో రేవంత్ రెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటారని తెలిపారు.వితనాభివృద్ధి ఛైర్మన్ అన్వేష్ మాట్లాడుతూ నాకు పదవి వచ్చింది అంటే ఆది కార్యకర్తల గొప్పతనమే అని, కిసాన్ కాంగ్రెస్ విభాగంలో రైతు సమస్యల పట్ల చేసిన పోరాటాలు చూసే కాంగ్రెస్ పార్టీ నాకు పదవి ఇచిందని, రైతు రుణమాఫి అనేది దేశ చరిత్రలోనే మరువలేనిదని, ఒకేసారి రెండు లక్షలు చేయడం అనేది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైందని కాబట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరింత సంబురాలు చేయాలనీ అయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి,డిసిసిబి ఛైర్మన్ రమేష్ రెడ్డి,గొర్త రాజేందర్,నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు,భీమ్గల మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి,బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,మెండోర ముత్యం రెడ్డి,కమ్మర్పల్లి సుంకేత రవి,వేల్పూరు నర్సారెడ్డి,ఎర్గట్ల దేవరెడ్డి,మోర్తాడ్ రాములు, ముప్కల్ ముత్యం రెడ్డి,రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడెం గంగా ప్రసాద్,రత్నాకర్,మర ఛంద్ర మోహన్,చంద్రు నాయక్, ఇట్టం జీవన్,కుంట రమేష్,జేజే నర్సయ్య,రంగు అనిల్ గౌడ్,మరియు అన్ని విభాగాల అధ్యక్షులు మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## కలెక్టరేట్ లో ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం




నిజామాబాద్, జూలై 19 (లోకంతీరు): ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. అయితే వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రశాంత్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్ తదితరులు ఉన్నారు.

## బాల బాలికలకు అవగాహన సదస్సు

బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి, జులై 19 ( లోకంతీరు ) : వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో జడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలోశుక్రవారం వర్డ్ సంస్థ మానిటరింగ్ కో ఆర్డినేటర్ ఎస్ రాజు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లావణ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లావణ్య 8 తరగతి నుంచి 10 తరగతి చదువుతున్న విద్యార్థులు అలాగే బలికల కౌమార దశలో వచ్చే మార్పులు గురించి ఆమె విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వర్డ్ సంస్థ మానిటరింగ్ కో ఆర్డినేటర్ ఎస్ రాజు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లావణ్య,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చిట్టాపూర్ లో దొంగల బీభత్సం...

## భారీగా నగలు చోరీ



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి, జులై 19 ( లోకంతిరు ) : బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన పుంచెట్టి లింగన్న అనే రైతు ఇంట్లో దొంగతనం జరిగి నగలు గుర్తుతెలియని వ్యక్తులు నగలు దొంగిలించినట్లు బాల్కొండ మండల ఎస్సై యాసిర్ అరాఫత్ కు బాధితుడు లింగన్నఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై, చోరీకి గురైన మున్నూరు కాపు కులానికి చెందిన పుంచెట్టి లింగన్న ఇంటికి వచ్చేసి దొంగతనం జరిగిన సంఘటన పరిశీలించారు. ఉదయం 10, 45 నిమిషాలకు ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనుల నిమిత్తం పొలం కు వెళ్లినట్లు లింగన్న పోలీసులకు తెలియజేశారు. పొలం పనులు చేసుకుని మధ్యాహ్నం 12 గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు పగలగొట్టి ఉన్నాయని, ఇంటి లోపలికివెళ్లి చూడగా ఇంట్లోని బీరువా తెరిచి ఉందని, బీరువాలో ఉన్న బంగారుకమ్మలు, బంగారు కడెం, బంగారు చైను, బంగారు గుండ్లు, బంగారు తీగ, ఉంగరం, మొత్తం ఎనిమిది తులాల ఐదు మాసాల



బంగారం దొంగతనానికి గురి అయ్యిందని బాధితులు పోలీసులకు విన్నవించారు. ఈ సందర్భంగా బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్ మాట్లాడుతూ, దొంగతనం గురైనసంఘటన స్థలంను పరిశీలించి, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు బాల్కొండ ఎస్సై తెలిపారు.

# రెండు రోజుల వ్యవధిలో 30 మందిపై వీధి కుక్క దాడి.. హడలెత్తుతున్న జనం

హైదరాబాద్ : రాష్ట్రంలో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. నిత్యం ఏదో ఓ చోట కుక్కల దాడిలో ప్రజలు గాయపడుతూనే ఉన్నారు. వీధికుక్కల దాడిలో చిన్నారులు మృత్యు వాత పడిన ఘటనలు ఇటీవల చోటుచేసుకున్నాయి. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకుంటామని అధికారులు చెపుతున్నా.. కార్యరూపం దాల్చడం లేదు. చివరికి హైకోర్ట్ ప్రభుత్వాన్ని మందలించినా ఎలాంటి మార్పు కనిపించడం లేదు. తాజాగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో రెండు రోజుల వ్యవధిలో ఓ శునకం సుమారు 30 మందిని గాయపరిచింది.అదే కుక్క హుజూరాబాద్‌లో పారిశు ద్ధ్య విధులకు వెళ్తున్న గాంధీనగర్‌కు చెందిన భాగ్య, విజయ్, సీనియర్ సానిటరీ సూపర్ వైజర్ రమేష్ పైదాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. అలాగే మామిళ్లవాడలో ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులను గాయ పరిచింది. కుక్కదాడిలో గాయపడినవారిని వరంగల్లోని ఎంజీఎంకు తరలించారు. కాగా, చిన్న పిల్లలు ఒంటరిగా కనిపిస్తే కుక్కలు దాడి చేస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. దీంతో పిల్లలను బయటకు పంపించడానికే స్థానికులు వణికి పోతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో నల్లబెల్లం పెట్టివేత.. ఇద్దరు అరెస్ట్

మహబూబ్‌నగర్ : నాటుసారా తయారీకి ఉపయోగించే నిషేధిత నల్లబెల్లాన్ని) తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటక నుంచి ఇద్దరు వ్యక్తులు చాల కాలంగా నాగర్ కర్నూల్, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు నాటుసారాకు వినియోగించే బెల్లం, పటికను సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు మేరకు శుక్రవారం మహబూబ్‌నగర్) బైపాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ మేరకు కర్ణాటక నుంచి వచ్చిన వాహనాన్ని నిలిపి తనిఖీలు నిర్వహించగా ఓ వాహనంలో 15 క్వింటాళ్ల బెల్లం, 40 కిలోల పటిక, నాలుగు లీటర్ల నాటు సారాను పట్టుకున్నారు. మూడు జిల్లాలకు బెల్లాన్ని సరఫరా చేస్తున్న గొల్ల రవి ఉపేంద్ర చారిలని అరెస్ట్ చేశారు. పట్టుబడిన బెల్లం విలువ సుమారు రూ.8.60లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. బెల్లం సరఫరాదారులను పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీకమలహాసన్ రెడ్డి అభినందించారు.



# మైక్రోసాఫ్ట్‌తో సంప్రదించాం.. సర్వర్ల అంతరాయంపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్




న్యూఢిల్లీ: ప్రముఖ టెక్ దిగ్గం మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన సాంకేతిక లోపం ప్రపంచవ్యాప్ంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. విమానాలు మొదలు బ్యాంక్‌లు, స్టాక్ మార్కెట్స్, సూపర్ మార్కెట్స్ వరకు పలు రంగాలకు అంతరాయం కలిగింది.ప్రపంచవ్యాప్తంగా చాలా మంది విండోస్ యూజర్లు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ అనే ఎర్రర్ సమస్యను ఎదుర్కొంటున్నారు.కాగా మైక్రోసాఫ్ట్ సర్వర్ అంతరాయం కారణంగా భారత్‌లోనూ పలు రంగాలపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌లో ఏర్పడ్డ అంతరాయాన్ని పరిష్కరించేందుకు భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మైక్రోసాఫ్ట్‌తో సంప్రదింపులు జరుపుతోంది. ఈ అంతరాయానికి కారణం ఏంటో గుర్తించారు. సమస్య పరిష్కారానికి కూడా ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి తెలిపారు. అలాగే సమస్య పరిష్కారానికి కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (అఖీ) మైక్రోసాఫ్ట్‌కు పలు కీలక సూచనలు చేసినట్లు మంత్రి ఎక్స్ వేదికగా ప్రకటించారు.అలాగే ఈ అంతరాయం నేషనల్ ఇన్ఫార్మాటిక్స్ సెంటర్‌పై (ఔఎఅ) ఎలాంటి ప్రభావం చూపలేదని మంత్రి పేర్కొన్నారు. ఎన్ఐసీ అనేది ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఎఅ) నెట్‌వర్క్, ఇది కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జిల్లాలకు సేవలను అందించే కమ్యూనికేషన్ నెట్‌వర్క్. దీనిపై ఎలాంటి ప్రభావం పడలేదు. దీంతో భారత్‌లో ప్రభుత్వ కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం లేనట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే భారత దేశంలో విస్తారా, ఇండిగో, స్పైస్‌జెట్, అకాసా వంటి విమానాయన సంస్థలపై ఈ అంతరాయం తీవ్ర ప్రభావం చూపుతోంది. చెన్ ఇన్‌కు సంబంధించిన సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. విమానయాన సంస్థలు ప్రస్తుతం ప్రయాణికులకు మాన్యువల్‌గానే టికెట్లను జారీ చేస్తున్నాయి. కాగా అంతరాయంపై మైక్రోసాఫ్ట్ సైతం అధికారికంగా ప్రకటించింది. నిరంతరం సేవలను మెరుగుపరుస్తున్నామని మైక్రోసాఫ్ట్ తెలిపింది. సమస్యను సరిదిద్దేందుకు అనేక బృందాలు పని చేస్తున్నాయని, ఇందుకు గల కారణాలను తెలుసుకుంటున్నామని తెలిపింది.

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా... రారా..

హైదరాబాద్, జులై 19, (న్యూస్ పల్స్)అటు కాంగ్రెస్? ఇటు బీఆర్ఎస్?. మధ్యలో ఎమ్మెల్యేలు? తెలంగాణ పొలిటికల్ స్క్రీన్‌పై టగ్ ఆఫ్ వార్ పొలిటికల్ సీన్ ఆసక్తిరేపుతోంది. బీఆర్ఎస్ శాసనసభాపక్షం విలీనమే టార్గెట్‌గా పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ? తన టార్గెట్‌ను చేరుకోడానికి డెడ్‌లైన్‌గా ఈ నెల 24ను ఎంచుకుందని తాజా సమాచారం. దీంతో బీఆర్ఎస్ పార్టీ అలర్ట్ అయింది. ఎమ్మెల్యేలు వరుసగా చేజారుతున్న పరిస్థితుల్లో శాసనసభాపక్షం విలీనమయ్యే పరిస్థితులు తెచ్చుకోకూడదనే ఉద్దేశంతో? మిగిలిన ఎమ్మెల్యేలను కాపాడుకునే మార్గాలను అన్వేషిస్తోంది. జులై 24 టెన్షన్‌తో బీఆర్ఎస్ హైఅలర్ట్‌లో ఉందంటున్నారు.ఈ నెల 24న శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆలోగా బీఆర్ఎస్ శాసనసభా పక్షాన్ని విలీనం చేసుకోవాలని టార్గెట్ పెట్టుకుంది కాంగ్రెస్ హైకమాండ్. సీఎం రేవంత్‌రెడ్డికి ఈ విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో? వరుసగా ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభించినా? గత నెల రోజులుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వలసలు జోరందుకున్నాయి. ప్రస్తుతం 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కి బైబై చెప్పేసి? అధికార పార్టీతో చేతులు కలిపారు.వీరిపై అనర్హత వేటు వేయించాలని బీఆర్ఎస్? తమ పార్టీలో చేరిన వారు అనర్హతకు గురికాకుండా ఉండాలంటే బీఆర్ఎస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పావులు కదుపుతున్నాయి. గత పదేళ్లలో రెండు సార్లు ఇలా ప్రత్యర్థి పార్టీల నుంచి ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకుని కాంగ్రెస్, టీడీపీ శాసనసభా పక్షం విలీనమైనట్లు ప్రకటించారు మాజీ సీఎం కేసీఆర్. ఇప్పుడు ఆయన చూపిన మార్గంలోనే నడుస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ పెద్దలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై గురిపెట్టారు.కాంగ్రెస్ టార్గెట్ చేరుకోడానికి సమయం



దగ్గరపడుతుండటంతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. గత వారం గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, మరికొందరు ఈ లిస్టులో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ శాసనసభాపక్షం విలీనం కావాలంటే 2/3వ వంతు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరాల్సివుంది. అంటే 38 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 26 మంది ఆ పార్టీని వీడాల్సి వుంటుంది. ఇప్పటికే 10 మంది ఎమ్మెల్యే హస్తం గూటికి చేరడంతో ఇంకా 16 మందిపై ఫోకస్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఐతే ఈ 16 మందిని కాపాడుకోడానికి విశ్వప్రయత్నాలు చేస్తోంది బీఆర్ఎస్.ప్రస్తుతం బీఆర్ఎస్‌లో 28 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో దాదాపు సగం మందిని చేర్చుకోవాలని కాంగ్రెస్? ఒక్కరినీ కూడా వదులుకోకూడదనే ఉద్దేశంతో బీఆర్ఎస్ వ్యూహ ప్రతివ్యూహాలు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఎంతలా ప్రయత్నించినా.. రోజుకో ఎమ్మెల్యే కారు దిగేస్తుండటంతో జులై 24లోగా ఏం జరుగుతుందనే ఆసక్తి ఎక్కువవుతోంది.వచ్చే అసెంబ్లీ సమావేశాలకు మాజీ సీఎం కేసీఆర్ హాజరుపైనా ఉత్కంఠ ఏర్పడుతోంది. అధికారం కోల్పోయిన తర్వాత కేవలం ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడానికి మాత్రమే అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్? ఆ తర్వాత రెండుసార్లు జరిగిన అసెంబ్లీ సెషన్స్‌కు హాజరుకాలేదు. ఇప్పుడు ఆ పార్టీ శాసనసభాపక్షమే లేకుండా చేస్తామని కాంగ్రెస్ సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో.. తమ ఎమ్మెల్యేలను కాపాడుకోడానికైనా మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో అడుగుపెడతారా? లేదా.. ఫామ్ హౌస్‌కే పరిమితమవుతారా? అన్నది సస్పెన్స్‌గా మారింది. మొత్తానికి జులై 24 టెన్షన్ బీఆర్ఎస్‌లో వణుకు పుట్టిస్తుండగా, కాంగ్రెస్ కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో రాజకీయం రక్తికడుతోంది

# రేవంత్ కు పెరిగిన గ్రాఫ్

హైదరాబాద్, జూలై 19, (న్యూస్ పల్స్) రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని ఈ విషయంలో రేవంత్ రెడ్డి ఇబ్బంది పడతారని విపక్ష పార్టీలు గట్టిగా నమ్ముతున్నాయి. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్ రెడ్డి వల్ల అవుతుందా అన్న ప్రశ్నలు ఎక్కువగా వినిపించాయి. కానీ రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని పార్లమెంట్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నిధులు లభ్యం కావడంతో ముందుగానే లక్ష రుణమాఫీ చేసేస్తున్నారు. గురువారం సాయంత్రం రైతుల ఖాతాల్లో రూ. లక్ష వరకూ జమ అవుతాయి. ఏడు వేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. నెలాఖరున లక్షన్నర లోపు.. వచ్చే ఆగస్టు పదిహేను లోపు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తారు. నిధుల సమీకరణపై స్పష్టమైన లక్ష్యంతో ఉండటంతో పూర్తి చేయడం పెద్ద కష్టం కాదని బావిస్తున్నారు. రెండు లక్షలు అంటే చిన్న మొత్తం కాదు. రైతు కుటుంబాలకు ఎన్నో సమస్యల పరిష్కారం చేస్తాయి. అందుకే రేవంత్ రెడ్డి ఇమేజ్ ఆమాంతం పెరగడం ఖాయమని అనుకోవచ్చు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డునే చూస్తున్నారు. ఈ కారణంగా ఒకే కుటుంబంలో ఇద్దరు లబ్దిదారులు అయ్యే అవకాశం ఉండదు. చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని అనుకోవచ్చు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో రేవంత్ ఏమీ చేయలేకపోయారు. మిగిలిన నాలుగు నెలల సమయంలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తు?న్నారు. కానీ ఆయన ఉద్యోగాల భర్తీ, పరీక్షల విషయంతో పాటు శాంతిభద్రతలు..ఇతర విషయాల్లో విమర్శలు



ఎదుర్కొంటున్నారు. పరీక్షలను వాయిదా వేయాలని పట్టుబడుతున్న విద్యార్థుల డిమాండ్ ను పట్టించుకోలేదు. వారి ఆందోళనలు తీవ్ర స్థాయికి చేరాయి. అలాగే మరికొన్ని హామీల అమలు విషయంలో ఆయనపై ఒత్తిడి పెరుగుతోంది. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న నగదు తో పాటు మరికొన్ని పథకాలు అమలు చేయాల్సి ఉంది. ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతోందన్న అంచనాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో.. రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా గోల్ కొట్టారని అనుకోవచ్చు. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి మిస్ కానివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీతో తెరపైకి వచ్చేస్తున్నారు. వచ్చే నెలన్నర పాటు ఆయన ఈ జాతర నిర్వహిస్తారు. మొత్తం సమస్యలన్నింటినీ పరిష్కరించేసుకుని.. పాజిటివ్ వైబ్స్ ను పెంచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నయి. అయితే ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాల్సి ఉంటుంది. లేకపోతే కొత్త సమస్యలు వచ్చి పడే అవకాశం ఉంది.

# ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తాం : మంత్రి తుమ్మల



పెద్దపల్లి : ఆయిల్ పామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారు. దేశంలో అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు చేసే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాత్ పల్లి గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..ప్రజల ఇబ్బందులు తెలుసుకొని కాంగ్రెస్ మేనిఫెస్టోలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేర్చిందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. ఎలాంటి వాతావరణంలోనైనా ఆయిల్ పామ్ సాగు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడానికి ప్రభుత్వం టార్గెట్‌గా నిర్ణయించిందన్నారు.


# ప్రెసిడెంట్ రేస్ నుంచి బైడెన్ తప్పుకోవాలి: బరాక్ ఒబామా



వాషింగ్టన్: ఈ ఏడాది జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరపున జో బైడెన్ మరోసారి రేసులో పాల్గొనేందుకు ఆసక్తిగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల ఆయన మతిమరుపు సమస్యతో బాధపడుతున్నారు. పలుమార్లు సభల్లో వింతగా ప్రవర్తించారు. దీనికి తోడు ప్రత్యర్థి రిపబ్లికన్ నేత ట్రంప్.. ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. దీంతో బైడెన్ కు వ్యతిరేకంగా డెమోక్రాట్లలో అసహనం వ్యక్తం అవుతోంది. ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై జో బైడెన్ పునరాలోచించాలని భావిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు. బైడెన్ విజయావకాశాలు సన్నగిల్లినట్లు ఒబామా అంచనా వేస్తున్నారు. బైడెన్ తన అభ్యర్థిత్వాన్ని మరోసారి ఆలోచించాల్సి వస్తుందన్నారు. వాషింగ్టన్ పోస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒబామా ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తమ పార్టీ నేతలకు కూడా చెప్పినట్లు ఒబామా పేర్కొన్నారు.ఒబామా దేశాధ్యక్షుడిగా ఉన్న సమయంలో.. 2009 నుంచి 2017 వరకు జో బైడెన్ ఉపాధ్యక్షుడిగా చేశారు. ఈసారి రేసు నుంచి బైడెన్ తప్పుకోవాలని చాలా మంది డెమోక్రాట్లు అభిప్రాయపడుతున్నారు. ఇక ఒబామా కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం గమనార్హం.ప్రస్తుతం బైడెన్ కోవిడ్‌తో బాధపడుతున్నారు. ఆయన తన ఇంట్లోనే ఉన్నారు. కానీ తన వయసు, ఫిట్‌నెస్ విషయంలో వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. వైట్‌హౌజ్‌కు రేసులోనే ఉన్నట్లు కూడా వెల్లడించారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన జిల్లా మత్స్య శాఖ అధికారి

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా ఫిషరీష్ ఆఫీసం ఇంట్లో ఉదయం నుంచి ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. మత్స్య సహకార సొసైటీ సభ్యుల నుంచి రూ.25 వేలు లంచం తీసుకుంటూ జిల్లా మత్యశాఖ అధికారి రూపేందర్ సింగ్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. దీంతో రూపేందర్ సింగ్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు ముమ్మరం చేశారు. గతంలో కూడా రూపేందర్ సింగ్ నిజామాబాద్ జిల్లాలో పని చేసినప్పుడు కూడా ఏసీబీకి పట్టుబడ్డారు.2018 -19 నుంచి సూర్యాపేట అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. లంచాలతో గద్వాల జిల్లా ఫిషరీస్ అధికారిక పోస్టింగ్ సంపాదించినట్లు తెలిసింది. ఉన్నతాధికారులను మేనేజ్ చేసి తిరిగి సూర్యాపేట జిల్లా అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. అతడికి అర్హత లేకున్నా ఉన్నత స్థాయి అధికారులు నాన్ గెజిటెడ్ ఆఫీసర్‌కి గెజిటెడ్ హోదా కల్పించినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# సినిమా తీరు

## మూవీ రివ్యూ : డార్లింగ్




నటీనటులు: ప్రియదర్శి–నభా నటేష్– అనన్య నాగళ్ళ–మురళీధర్ గౌడ్–విష్ణు ఓయ్–బ్రహ్మానందం–రఘుబాబు తదితరులు సంగీతం: వివేక్ సాగర్ ఛాయాగ్రహణం: నరేష్ రామదురై మాటలు: సాయి హేమంత్ నిర్మాతలు: నిరంజన్ రెడ్డి–చైతన్య కథ–స్క్రీన్ ప్లే –దర్శకత్వం: అశ్విన్ రామ్ కామెడీ–క్యారెక్టర్ రోల్స్ తో ఆకట్టుకున్న ప్రియదర్శి.. 'మల్లేశం'.. 'బలగం' లాంటి చిత్రాల్లో లీడ్ రోల్స్ లోనూ మెప్పించాడు. ఇప్పుడు అతను హీరోగా నటించిన కొత్త చిత్రం.. డార్లింగ్. నభా నటేష్ దర్శికి జోడీగా నటించిన ఈ చిత్రాన్ని అశ్విన్ రామ్ రూపొందించాడు. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: రాఘవ్ (ప్రియదర్శి) మేక్ మై ట్రిప్ సంస్థలో ఉద్యోగి. త్వరగా పెళ్లి చేసుకుని వ్యక్తిగత జీవితంలో స్థిరపడాలని.. భార్యతో కలిసి పారిస్ ట్రిప్ వెళ్లాలని ఆశ పడుతున్న అతడికి నిరాశ తప్పదు. తన పెళ్లి ప్రయత్నాలు అంతగా ఫలించవు. చివరికి ఓ అమ్మాయితో పెళ్లి ఖాయమైనా.. కొన్ని నిమిషాల్లో తాళి కట్టబోతుండగా ఆ అమ్మాయి ప్రేమించిన అబ్బాయితో లేచిపోతుంది. ఇక జీవితం మీద విరక్తి పుట్టి ఆత్మహత్య చేసుకోవాలనుకున్న రాఘవ్ కు.. అనుకోకుండా ఆనంది (నభా నటేష్) పరిచయం అవుతుంది. ఆమెను ఇష్టపడ్డ రాఘవ్.. తనతో పెళ్లికి రెడీ అయిపోతాడు. ఆనంది కూడా తనతో పెళ్లికి ఓకే చెప్పేస్తుంది. హఠాత్తుగా ఇద్దరూ పెళ్లి చేసుకుంటారు. కానీ పెళ్లయిన తొలి రోజు రాత్రే రాఘవ్ కు ఆనంది చుక్కలు చూపించేస్తుంది. ఆమె స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ తో బాధ పడుతున్నట్లు తెలిసి బెంబేలెత్తిపోతాడు రాఘవ్. మరి ఆమెతో రాఘవ్ పడ్డ పాట్లు ఏంటి.. ఈ సమస్య నుంచి అతనెలా బయట పడ్డాడు.. ఈ విషయాలు తెర మీదే చూసి తెలుసుకోవాలి. కథనం–విశ్లేషణ: 'అపరిచితుడు' సినిమాలో స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ అనే కొత్త కాన్సెప్ట్ ప్రేక్షకులకు పరిచయం చేసి పెద్ద షాకే ఇచ్చాడు శంకర్. విక్రమ్ డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రను అసామాన్య రీతిలో పండించి ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. థియేటర్ల నుంచి బయటికి వచ్చాక కూడా ప్రేక్షకులను వెంటాడే స్థాయిలో ఆ పెర్ఫామెన్స్ థ్రిల్ అందించింది. ఆ తర్వాత 'ఛత్రపతి' సినిమాలో వేణు మాధవ్ 'అపరిచితుడు' పాత్రను అనుకరిస్తూ స్ప్లిట్ పర్సనాలిటీ మీద కామెడీ చేస్తే పగలబడి నవ్వుకున్నాం. ఇప్పుడు 'డార్లింగ్' సినిమా కూడా ఈ స్ప్లిట్ పర్సనాలిటీ ఉన్న ఓ పాత్ర చుట్టూ తిరిగే కథే. కానీ ఈ సినిమాలో ఆ పాత్రను.. దాన్ని పోషించిన నటి పెర్ఫామెన్స్ చూస్తే 'అపరిచితుడు'లో మాదిరి థ్రిల్ ఫీలవ్వాలో.. 'ఛత్రపతి' తరహాలో నవ్వుకోవాలో అర్థం కాదు. 'అపరిచితుడు' నుంచి అరువు తెచ్చుకున్న కాన్సెప్ట్ తో అసలు 'డార్లింగ్'ను థ్రిల్లర్ గా మలచాలో.. కామెడీ సినిమాగా తీర్చిదిద్దాలో తెలియని అయోమయంలోనే దర్శకుడు అశ్విన్ రామ్ మొత్తం సినిమాను లాగించేసినట్లున్నాడు. చివరికి ఈ కాన్సెప్ట్ రెంటికీ చెడి నవ్వుల పాలైన పరిస్థితి. ఒక రేంజిలో పెర్ఫామ్ చేయాల్సిన పాత్ర ఏదైనా డిజైన్ చేసుకున్నపుడు అందుకు తగ్గ పెర్ఫామర్ ను ఎంచుకోవడం చాలా కీలకమైన విషయం. 'అపరిచితుడు'లో విక్రమ్ కాకుండా పెద్దగా నటన రాని ఇంకెవరైనా సగటు హీరోను ఊహించుకుంటే ఆ ఊహే భయంకరంగా ఉంటుంది. పాత్రలో ఎంత విషయం ఉన్నా.. అందుకు తగ్గ ఆర్టిస్ట్ లేకపోతే అది పండక మొత్తం సినిమానే చెడిపోతుంది. 'డార్లింగ్' సినిమాలో సరిగ్గా ఇదే జరిగింది. 'నన్ను దోచుకుందువటే' లాంటి చిత్రాల్లో చలాకీ అమ్మాయి పాత్రల్లో నభా నటేష్ బాగానే చేసింది కానీ.. 'డార్లింగ్'లో ఏకపాత్రాభినయం చేయాల్సిన టిపికల్ క్యారెక్టర్లో నభా తేలిపోయింది. ఒక మనిషిలో ఐదుగురు వేరే వ్యక్తులు ఉండి.. అందుకు తగ్గట్లుగా హావభావాలు పలికించాల్సిన పాత్రలో నభా మినిమం అంటే మినిమం ఎఫర్ట్ కూడా పెట్టలేకపోయింది. దర్శకుడు కూడా ఏమాత్రం కసరత్తు చేయకుండా.. ఎలా తోచితే అలా నటించేయమని చెప్పాడో ఏమో కానీ.. సెన్సేషనల్ పెర్ఫామెన్స్ అవసరమైన పాత్రను నభా చాలా తేలిగ్గా చేసి పడేయడంతో ఆ పాత్ర చిరాకు పెట్టించేలా తయారైంది. ప్రేక్షకులు థ్రిల్ ఫీలవ్వాల్సిన క్యామెడీగా నవ్వుకుని.. నవ్వాల్సిన చోట విసుగెత్తిపోయి.. మొత్తంగా 'డార్లింగ్' సినిమానే కంగాళీగా తయారైంది. 'డార్లింగ్' సినిమాలో కథ మలుపు తిరిగే తీరే చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. పెళ్లి కోసం తహతహలాడిపోయే అబ్బాయి పాత్రలో ప్రియదర్శి అరంగేట్రం.. ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు కొంత ఫన్నీగా అనిపిస్తాయి. పెళ్లి మండపం నుంచి వధువు లేచిపోవడం.. ఆ తర్వాత అతను ఆత్మహత్యకు సిద్ధపడిపోవడం.. చావు ముంగిట ఓ అమ్మాయి మాటలకు ప్రభావితమై ఆ ప్రయత్నాన్ని విరమించుకోవడం.. తనలో ప్రేరణ కలిగించిన అమ్మాయినే పెళ్లి చేసుకోవడానికి రెడీ అయిపోవడం.. ఇంత వరకు బాగానే అనిపిస్తుంది. కానీ ఓ అమ్మాయి నిమిషాల్లో ఓకే చెప్పేసి తనను పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడడమేంటో మింగుడు పడదు. కానీ తనకున్న సమస్యను బయటపెట్టి దాని మీద కొంతసేపు క్యూరియస్ గా డ్రామాను నడిపిన దర్శకుడు సినిమా మీద కొంత ఆసక్తి రేకెత్తించగలిగాడు. కానీ మొదట్లో హీరోయిన్ స్ప్లిట్ పర్సనాలిటీ సమస్య మీద కొన్ని సీన్లు ఫన్నీగా అనిపించినా.. ఆ తర్వాత మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ అంటూ సమస్యను పెద్దది చేశాక తెర మీద హీరోకే కాదు.. చూసే ప్రేక్షకులకు కూడా కళ్లు బైర్లు కమ్ముతాయి. ఒక లాజిక్ లేకుండా దర్శకుడు ఈ పాయింట్ ను ఎలా పడితే అలా వంకర్లు తిప్పేశాడు. వేర్వేరు వ్యక్తుల తరహాలో నభా ఏకపాత్రాభినయం చూశాక ఈ సినిమా మీద పూర్తిగా ఆశలు కోల్పోతాం. ఆ సన్నివేశంతోనే సినిమా నవ్వులు పాలైపోయింది. ఏమాత్రం లాజికల్ గా అనిపించని సన్నివేశాలు ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడతాయి. ఇక ఈ కథ ఎలా ముగుస్తుందా అని చివరి వరకు కూర్చోవడమే మిగులుతుంది. ముగింపులో ప్రియదర్శి పెర్ఫామెన్స్ మినహాయిస్తే చెప్పుకోవడానికి ఏమీ లేదు. హీరోయిన్ ఫ్లాష్ బ్యాక్ వ్యవహారమంతా అనాసక్తికరంగా ఉండి ప్రేక్షకుల్లో కాస్తయినా ఎగ్జైట్మెంట్ కలిగించదు. మొత్తంగా చూస్తే 'డార్లింగ్' సినిమాలో చెప్పుకోదగ్గ విశేషాలు ఏమీ లేవు. దీన్నొక వ్యర్థ ప్రయత్నంగా చెప్పొచ్చు. నటీనటులు: ఏ పాత్ర చేసినా సిన్సియర్ గా పెర్ఫామ్ చేయడానికి చూస్తాడు ప్రియదర్శి. 'డార్లింగ్' సినిమా ఎలా ఉన్నా.. తన పెర్ఫామెన్స్ బాగుంది.

## వివిధ జుట్టు సమస్యలకు ఇంట్లో మీరే స్వయంగా తయారుచేసుకోగల ఆయిల్ రెసిపీ



హెయిర్ ఆయిల్ మసాజ్ జుట్టును జాగ్రత్తగా చూసుకోవడం మరియు ఒత్తుగా మరియు నల్లగా ఉంచడం కొత్తేమీ కాదు. మనమంతా కొన్నేళ్లుగా ఇలా చేస్తున్నాం. మరియు ఈ లోపల, కొబ్బరి నూనె మసాజ్ పురాతన నివారణగా పరిగణించబడుతుంది. మరియు ఇది జుట్టు సంరక్షణకు ఉత్తమమైన పద్ధతి అని నిరూపించబడిందనడంలో సందేహం లేదు. ఈ రకమైన హెయిర్ ఆయిల్ మసాజ్ తలలోపల చిన్న మార్పులు చేయడం వల్ల మీకు చాలా ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని మీకు తెలుసా. ఇక్కడ మేము మీ జుట్టు నూనెను ఇతర నూనెలు మరియు పదార్థాలతో కలపడం గురించి మాట్లాడుతున్నాము, ఇది మీకు గరిష్ట ప్రయోజనాలను ఇస్తుంది మరియు మీరు మీ జుట్టు సంరక్షణను ఉన్నత స్థాయికి తీసుకెళ్లవచ్చు. మరియు ఇది మీ జుట్టు నాణ్యతను పెంచడమే కాక, వివిధ రకాల జుట్టు సమస్యలలో కూడా పనిచేస్తుంది. ఇందులో జుట్టు రాలడం, చుండ్రు, తెల్ల జుట్టు వంటి అన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. మరియు ఈ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, మేము ఈ వ్యాసంలో కొన్ని ఆవిజ హెయిర్ ఆయిల్ వంటకాలను ప్రస్తావించాము, ఇవి వివిధ జుట్టు సమస్యలతో పోరాడటానికి మరియు మీ జుట్టు నాణ్యతను పెంచడానికి సహాయపడతాయి. అవి.. 1. కొబ్బరి నూనె, ఉల్లిపాయ, వెల్లుల్లి జుట్టు రాలడం అరికడుతుంది1. కొబ్బరి నూనె, ఉల్లిపాయ, వెల్లుల్లి జుట్టు రాలడం అరికడుతుందికొబ్బరి నూనె జుట్టు రాలడాన్ని నివారించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి జుట్టు కుదుళ్లలోకి లోతుగా చొచ్చుకుపోతుంది. ఉల్లిపాయలు సల్ఫర్ కు మంచి మూలం, ఇది జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు జుట్టు రాలడాన్ని నివారించడంలో సహాయపడుతుంది. వెల్లుల్లిలో ఉండే సిలికాన్ ఆమ్లం జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది మరియు మీ జుట్టుకు ప్రకాశాన్ని ఇస్తుంది. లావెండర్ ఆయిల్ యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటుంది, ఇవి జుట్టును పోషిస్తాయి మరియు జుట్టును దెబ్బతీస్తాయి. కావలసినవి6 టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె చిన్న ఉల్లిపాయ2 వెల్లుల్లి రెబ్బలులావెండర్ ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలుఎలా ఉపయోగించాలిపాన్ లో కొబ్బరి నూనె తీసుకొని తక్కువ మంట మీద వేడి చేయాలిఉల్లిపాయను సమానంగా ముక్కలు చేసి పాన్ లోపల ఉంచండివెల్లుల్లి రెబ్బల్ని సమానంగా చూర్ణం చేసి పాన్ లోపల కూడా ఉంచండి. ఇప్పుడు సమానంగా కలపాలి. నూనె ఉడకబెట్టడం ప్రారంభమయ్యే వరకు వేడి చేయండిఅప్పుడు దానిని తీసివేసి చల్లబరచండిఅందులో కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ వేసి సమానంగా కలపాలిఇప్పుడు ఎయిర్ టైట్ కంటైనర్ లోపల నూనె నిల్వ చేయండితర్వాత మీ జుట్టు పొడవును బట్టి 1 లేదా 2 టేబుల్ స్పూన్లు తీసుకోండితర్వాత మీ నెత్తి లోపలి భాగంలో మెత్తగా మసాజ్ చేసి మీ జుట్టు మీద రాయండి30 నిమిషాలు విశ్రాంతి తీసుకోండిసమానంగా శుభ్రంసాధారణంగా షాంపూ చేసి, మీ జుట్టు పొడిగా ఉండనివ్వండి. 2. జుట్టు పెరుగుదలకు మందార, కొబ్బరి నూనె మరియు బాదం నూనె2. జుట్టు పెరుగుదలకు మందార, కొబ్బరి నూనె మరియు బాదం నూనెమందారంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది జుట్టును పోషిస్తుంది మరియు తలపై పూసినప్పుడు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. కొబ్బరి నూనె హెయిర్ షాఫ్ట్ లోకి లోతుగా చొచ్చుకుపోతుంది మరియు జుట్టు పెరుగుదలను ఉత్తేజపరిచేందుకు జుట్టు కుదుళ్లను పోషిస్తుంది. విటమిన్ ఇ అధికంగా ఉండే బాదం నూనె జుట్టు పెరుగుదలను బలంగా మరియు ఆరోగ్యంగా ప్రోత్సహిస్తుంది. కావలసినవి1/2 కప్పు మందార ఆకులు2 మందార, పువ్వు1/4 కప్పు కొబ్బరి నూనె1/4 బాదం నూనెఎలా ఉపయోగించాలిమందార ఆకులు మరియు పువ్వులను సమానంగా కడగాలి మరియు ఎండలో ఆరబెట్టండిఒక బాణలిలో కొబ్బరి నూనె మరియు బాదం నూనె వేసి మీడియం మంట మీద ఉంచండి. పాన్ లోపల ఎండిన మందార ఆకులు మరియు పువ్వులు వేసి సమానంగా కదిలించు.

## శంకర్ లెక్క తేలింది? ఇప్పుడు మణిరత్నం లెక్క

యూనివర్సల్ యాక్టర్ కమల్ హాసన్ 28 ఏళ్ళ క్రితం స్టార్ డైరెక్టర్ శంకర్ తో ఇండియన్ మూవీ చేశారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. తరువాత శంకర్, కమల్ హాసన్ మళ్ళీ కలిసి పనిచేయలేదు. అయితే 2017లో ఇండియన్ 2 మూవీని శంకర్ ఎనౌన్స్ చేశారు. తరువాత గ్రాండ్ గా లాంచ్ అయిన మధ్యలో చాలా అవాంతరాలు ఎదురయ్యాయి. అన్నింటిని దాటుకొని జులై 12న థియేటర్స్ లోకి వచ్చింది. ఈ మూవీ కమల్ హాసన్ కెరియర్ లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్ గా నిలిచింది. శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్ అనేసరికి భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఇండియన్ 2 మూవీ ఆ అంచనాలని అందుకోలేకపోయింది. కథాంశం పరంగా ఈ సినిమా ప్రేక్షకులని బోర్ కొట్టించింది. పెట్టిన పెట్టుబడిలో కనీసం 40% శాతం కూడా రికవరీ వచ్చేలా కనిపించడం లేదు. ఇండియన్ మూవీకి ఆడియన్స్ ఎంత బాగా కనెక్ట్ అయ్యారో అంతకు మించి ఇండియన్ 2కి రిజక్ట్ చేశారు. శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్ మూవీ ఇండియన్ 2 మూవీ అయితే ఆల్ మోస్ట్ అవుట్ అయిపోయినట్లే. ఇప్పుడు కోలీవుడ్ ప్రేక్షకుల దృష్టి మణిరత్నం, కమల్ హాసన్ కాంబినేషన్ లో రెడీ అవుతోన్న థగ్ లైఫ్ మూవీపైన పడింది. 38 ఏళ్ళ తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా తెరకెక్కుతోంది. చివరిగా కమల్ హాసన్, శంకర్ 1987లో నాయకన్ మూవీ కోసం కలిసి పనిచేశారు. ఆ సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే. కమల్ హాసన్ కెరియర్ లో బెస్ట్ మూవీస్ లో నాయకన్ కూడా ఒకటి. ఈ సినిమా స్ఫూర్తితో తరువాత చాలా మంది దర్శకులు మూవీస్ చేసి సూపర్ హిట్ అందుకున్నారు. మరల మూడు దశాబ్దాల తర్వాత థగ్ లైఫ్ కోసం కలిసి పనిచేస్తున్నారు. ఈ సినిమాకి కథని కమల్ హాసన్ అందించడం విశేషం. మణిరత్నం చివరిగా పొన్నియన్ సెల్వన్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేదు. అయితే థగ్ లైఫ్ తో పాన్ ఇండియా లెవల్ లో బ్లాక్ బస్టర్ కొట్టాలనే కసితో ఉన్నారు. మణిరత్నం బ్రాండ్ తో వస్తోన్న సినిమా కాబట్టి కొంత హైప్ క్రియేట్ అయ్యింది. మరి ఈ లెజెండరీ కాంబినేషన్ కి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ఫలితం వస్తుందనేది వేచి చూడాలి. ఈ ఏడాది డిసెంబర్ లో థగ్ లైఫ్ సినిమాని థియేటర్స్ లోకి తీసుకొని రాబోతున్నారు.

## అందానికే మరో అందం....



## అబ్బవరం 'క'.. భలే క్లోజ్ చేశారు

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం సినిమా సినిమాకి తనని తాను మెరుగుపరుచుకుంటూ హీరోగా ఎస్టాబ్లిష్ అయ్యే ప్రయత్నం చేస్తున్నారు. చివరిగా కిరణ్ నుంచి వచ్చిన మీటర్, రూల్స్ రంజన్ సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. దీంతో కొంత గ్యాప్ తీసుకున్నాడు. తన మొదటి సినిమా హీరోయిన్ రహస్య గోరఖ్ తో ప్రేమాయణాన్ని నెక్స్ట్ లెవల్ కి తీసుకొని వెళ్లి ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. ఇదిలా ఉంటే తాజాగా తన కొత్త సినిమా టీజర్ ని కిరణ్ రిలీజ్ చేశారు. 'క' టైటిల్ తో పీరియాడిక్ జోనర్ లో రియలిస్టిక్ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటి వరకు చేసిన సినిమాలకి భిన్నమైన కంటెంట్ తో టైం ట్రావెల్ కాన్సెప్ట్ ని లింక్ చేస్తూ ఈ సినిమాని సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. కిరణ్ అబ్బవరం క్యారెక్టర్ కూడా చాలా కొత్తగా ఉంది. టీజర్



తోనే సినిమాపై క్యూరియాసిటీ క్రియేట్ చేశారు. ఇప్పటి వరకు కిరణ్ అబ్బవరం చేసిన సినిమాలలో దేనికి రానంత హైప్ 'క' చిత్రానికి వచ్చింది. పాన్ ఇండియా రేంజ్ లోనే ఈ సినిమాని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ మూవీకి కిరణ్ అబ్బవరం కూడా నిర్మాణ భాగస్వామిగా ఉండటం విశేషం. అతని కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కుతోంది. సుజీత్ సందీప్ ఈ సినిమాతో దర్శకులుగా పరిచయం అవుతున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. కిరణ్ అబ్బవరం కాబోయే భార్య రహస్య గోరఖ్ ఈ మూవీకి సిఈఓగా వ్యవహరిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా టీజర్ కి అదిరిపోయే రెస్పాన్స్ రావడంతో డిస్ట్రిబ్యూటర్స్ ఫ్యాన్సీ ధరని రైట్స్ కోసం ఆఫర్ చేస్తున్నారంట. ఇప్పటికే ఆల్ మోస్ట్ బిజినెస్ క్లోజ్ అయ్యిందనే మాట వినిపిస్తోంది. డిజిటల్ రైట్స్ కోసం డిస్కషన్స్ జరుగుతున్నాయంట. త్వరలో ఇవి కూడా మంచి ధరకి అమ్ముడయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. మూవీకి సాలిడ్ బిజినెస్ జరగడంతో ఈ చిత్రాన్ని ముందుగా రిలీజ్ చేయాలని కిరణ్ అబ్బవరం టీమ్ ప్లాన్ చేస్తోందంట. మొత్తానికి టీజర్ తోనే సాలిడ్ హైప్ క్రియేట్ చేసిన కిరణ్ మంచి డీల్స్ అందుకున్నట్లు తెలుస్తోంది. ఇది కాకుండా 'దిల్ రూబా' అనే లవ్ స్టోరీ మూవీ కూడా కిరణ్ అబ్బవరం చేస్తున్నాడు. అయితే 'క' రిలీజ్ తర్వాతనే ఆ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ఛాన్స్ ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాల టాక్. మరి రూల్స్ రంజన్ సినిమా తర్వాత లాంగ్ గ్యాప్ తీసుకున్న కిరణ్ అబ్బవరం 'క' మూవీతో ఎలాంటి సక్సెస్ అందుకుంటాడు అనేది చూడాలి.

## ప్రమాదంలో ఆ ముగ్గురి వన్డే కెరీర్.. బిగ్ షాకిచ్చిన గంభీర్.. రిటైర్మెంట్ ప్రకటించాల్సిందే?

రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు ఐసీసీ ట్రోఫీని గెలుచుకోవడం ద్వారా కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు ఘనంగా వీడ్కోలు పలికింది. అయితే ఆ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా అంతర్జాతీయ టీ20ల నుంచి రిటైర్ అయ్యారు. రాహుల్ ద్రవిడ్ తర్వాత గౌతమ్ గంభీర్ టీమ్ ఇండియా కొత్త



కోచ్‌గా ఎంపికయ్యాడు. ఇప్పుడు కోచ్‌గా గంభీర్ తొలి శ్రీలంక పర్యటనకు టీ20, వన్డే జట్టును ప్రకటించాడు. ఇందులో, ౹20 నుంచి రిటైర్ అయిన జడేజాతో పాటు, ఇతర ఇద్దరు భారత ఆటగాళ్ల కెరీర్ కూడా ప్రమాదంలో పడింది. వారి నిష్క్రమణకు మార్గం చూపినట్లు తెలుస్తోంది. జడేజాకు చోటు దక్కలేదు.. వాస్తవానికి, శ్రీలంకతో జరిగిన వన్డేలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీమ్ ఇండియాకు తిరిగి వచ్చారు. రియాన్ పరాగ్, హర్షిత్ రాణా లాంటి యువ ఆటగాళ్లు తొలిసారి వన్డే టీమ్ ఇండియాలో చోటు దక్కించుకున్నారు. వన్డే టీమ్ ఇండియాలో రవీంద్ర జడేజాకు చోటు దక్కకపోగా, అతడితో పాటు టీ20 కెప్టెన్లుగా మారిన సూర్యకుమార్ యాదవ్, యుజువేంద్ర చాహల్‌ల వన్డే కెరీర్‌పై ప్రశ్నలు తలెత్తాయి. టీ20 టీమ్ ఇండియాకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా నియమితులయ్యాడు. అతడిని వన్డే జట్టు నుంచి తప్పించి, అతని స్థానంలో రియాన్ పరాగ్‌కు మిడిల్ ఆర్డర్‌లో అవకాశం కల్పించారు. సూర్యకుమార్ యాదవ్ వన్డే కెరీర్ గురించి మాట్లాడితే, ఇప్పటివరకు అతను భారత్ తరపున 37 వన్డే మ్యాచ్‌లు ఆడి 773 పరుగులు మాత్రమే చేయగలిగాడు. యుజ్వేంద్ర చాహల్ గురించి మాట్లాడితే, అతను ౹20 ప్రపంచ కప్ 2024 సమయంలో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. ప్రస్తుతం శ్రీలంకతో ౹20, ౹ాఆఎ సిరీస్‌లకు దూరమయ్యాడు. చాహల్ టీమ్ ఇండియాలో కొనసాగడానికి తనను తాను నిరూపించుకోలేకపోయాడు. అతను చాలా మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. భారత్ తరపున చాహల్ ఇప్పటివరకు 72 వన్డేల్లో 121 వికెట్లు, 80 టీ20ల్లో 96 వికెట్లు పడగొట్టాడు.

## పాక్‌ను ఢీ కొట్టే భారత ప్లేయింగ్ 11 ఇదే.. ఓపెనర్లుగా తుఫాన్ జోడీ.

మహిళల ఆసియా కప్ 2024 జులై 19 నుంచి శ్రీలంక వేదికగా ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో 8 జట్లు పాల్గొంటున్నాయి. ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టు ఈ టోర్నీలో తన తొలి మ్యాచ్‌ను జులై 19న పాకిస్థాన్‌తో ఆడనుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమ్ ఇండియా తన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై గెలిచి తన ప్రచారాన్ని ప్రారంభించాలనుకుంటోంది. దీని కోసం, జట్టు బలమైన ప్లేయింగ్ చీఎతో వెళ్లవచ్చు. తద్వారా విజయానికి మార్గం సులభం అవుతుంది. భారత జట్టులో చాలా మంది అద్భుతమైన ఆటగాళ్లు ఎంపికయ్యారు. వారిలో ప్లేయింగ్ 11ను ఎంపిక చేయడం అంత సులభం కాదు. అయితే, ఇటీవలి మ్యాచ్‌ల ఆధారంగా, ప్లేయింగ్ ఎలెవన్ రూపురేఖలు చాలా వరకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. స్మృతి మంధాన, షెఫాలీ వర్మ జోడీ గత కొంత కాలంగా టీమిండియా తరపున అద్భుత ప్రదర్శన చేసింది. వీరిద్దరూ ఇటీవల దక్షిణాఫ్రికాపై అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌పై ఇన్నింగ్స్‌ను ప్రారంభించే బాధ్యత వీరిపైనే ఉంటుంది. ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లు తమ తుపాన్ శైలికి ప్రసిద్ధి చెందారు. వారి ప్రయత్నాలు మొదటి నుంచి పాక్ బౌలర్లపై ఒత్తిడి తెచ్చేలా ఉంటాయి. మిడిలార్డర్‌లో జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ టీమ్ ఇండియాకు కీలక బ్యాట్స్‌మెన్‌లు. ఇద్దరు ఆటగాళ్లు చాలా కాలంగా మిడిలార్డర్‌లో టీమిండియాకు మంచి ప్రదర్శన కనబరిచి మంచి ఫామ్‌లో కూడా ఉన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.